**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 17 మే, 2023.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.జయరాం,** ఆఫీసు కార్యదర్శి

**విషయం : మత్స్యకార భరోసా భృతి రాష్ట్రంలోని మత్స్యకారులందరికీ అందించాలని కోరుతూ..**

వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఇచ్చే మత్స్యకార భరోసా భృతి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోని వేటపై ఆధారపడి జీవనం సాగించే మత్స్యకారులు, అనుబంధ మత్స్యకార్మికులకు వర్తింపజేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

నేడు మత్స్యకారులకు వర్తించే పథకాలు మొత్తం 2015లో గుర్తించిన లెక్క ల ప్రకారమే అందజేస్తున్నారు. అప్పటి ప్రభుత్వం గుర్తించిన రికార్డుల ప్రకారమే రాష్ట్రంలో మోటరైజ్‌డ్ బోట్లు 20 వేలు, మెకనైజ్‌డ్ బోట్లు 6 వేలు ఉన్నాయి. వాస్తవానికి వీటి సంఖ్య ఇంకా అదనంగా ఉంటుంది. అంతేకాక మెట్ట ప్రాంతాల్లోను, నదీ తీర ప్రాంతాల్లోను సాంప్రదాయిక వేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులు 1,60,000 మంది ఉంటారు. వీరితోపాటు ప్యాకింగ్, ట్రాన్స్‌పోర్టు, మార్కెటింగ్‌లపై ఆధారపడి జీవించేవారికి కూడా వేట నిషేధ కాలంలో ఉపాధి ఉండదు. వీరందరికీ కూడా ప్రభుత్వం నుండి వేట నిషేధ భృతి అందించాల్సిన అవసరం ఉంది. కానీ మత్స్యకార భరోసా పథకం కింద 20 వేల మోటరైజ్‌డ్ బోట్లుపై పని చేసే మత్స్యకారులకు (బోటుకు 6గురు చొప్పున) మాత్రమే భృతి అందిస్తున్నారు. దీని వల్ల అర్హులైన మత్స్యకారులందరూ పరిహారానికి దూరమవుతున్నారు.

ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి ప్రస్తుత అంచనాల ప్రకారం లబ్ధిదారులను గుర్తించి సముద్రతీర, మెట్ట ప్రాంతాలలోని మత్స్యకారులందరికీ భృతి అందించాలని కోరుతున్నాము. బోట్లకు ప్రభుత్వం ఇచ్చే డీజిల్ చిన్న బోట్లకు 2000 లీటర్లు, పెద్ద బోట్లకు 3000 లీటర్లు ఇవ్వాలని, చేపల చెరువులకు ఇచ్చే విద్యుత్ సబ్సిడీ పునరుద్ధరించాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి